పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# యెహోషువ నాయకత్వ బాధ్యతలను స్వీకరించుట

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2014 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

మోషే మరణించిన తరువాత
ఇశ్రాయేలీయులను నడిపించుటకు తనను
దేవుడు ఎన్నుకొన్నాడని యెహోషువ
గ్రహించాడు. ఆ పనికొరకు యెహోషువ
తన్నుతాను సిద్ధపరచుకొన్నాడు. ప్రజలు తన
మాటకు విధేయత చూపించినయెడల వారికి
వాగ్దాన దేశములో విజయమును మరియు
ఐశ్వర్యమును ఇస్తానని
దేవుడు  యెహోషువకు
వాగ్దానము  చేశాడు.





దేవునికి ఎల్లప్పుడు
విధేయత చూపి
యెహోషువను
వెంబడిస్తామని
ఇశ్రాయేలీయులు
వాగ్దానము చేశారు.
యెరికో పట్టణమును వేగు
చూచుటకు యెహోషువ
కొందరిని పంపించాడు.
మొదట ఇశ్రాయేలీయులు
యుద్ధము చేయవలసినది
ఈ యెరికో మీదనే.



కొందరు వేగులవారు దేశములో ప్రవేశించారని యెరికో రాజు తెలుసుకొని వారిని పట్టుకొనుటకు తన సైనికులను పంపాడు. వారు రాహాబు ఇంటికి వచ్చి తలుపును గట్టిగాకొట్టి వేగులవారికోసం వెదికారు. వెంటనే రాహాబు వారిని జనుపకట్టెలో దాచిపెట్టింది.

ఆ సైనికులు వెళ్ళిపోయిన తరువాత ఆమె త్రాడు వేసి వారిని క్రిందికి దించింది. ఆమె వేగులవారికి ఎందుకు సహాయంచేసింది? దేవుడు వారితో ఉన్నాడని ఆమెకు తెలుసు. తన ప్రాణం కాపాడబడాలని ఆమె అనుకొంది. రాహాబును ఆమె కుటుంబమును రక్షిస్తామని వేగులవారు ఆమెకు వాగ్దానము చేశారు.



యెరికోను చేరకమునుపు ఇశ్రాయేలీయులు యొర్దాను నదిని దాటవలసివచ్చింది. కాని నదిని దాటుటకు అక్కడ వంతెన లేదు. ఇప్పుడు ప్రజలు ఎలా ఆ నదిని దాటబోతున్నారు?



పది ఆజ్ఞలు ఉన్న నిబంధన మందసమును మోయుచున్న యాజకులు ప్రజలకు మరియు సైన్యముకు ముందుగా నడవాలని దేవుడు యెహోషువకు ఆజ్ఞాపించాడు. యాజకుల పాదములు నదిని తాకగానే దేవుడు అద్భుతం చేశాడు. దేవుడు ఆ నదిని ఆరిపోవునట్లుగా చేశాడు.



ప్రజలందరు నదిని దాటిన
తరువాత వారు పన్నెండు
పెద్ద రాళ్లను తెచ్చి యొర్దాను
నదీతీరమున ఉంచారు.
దేవుడు తమ యెడల
జరిగించిన కార్యములను
తమ పిల్లల పిల్లలకు
చెప్పుటకై ఈ రాళ్లు
జ్ఞాపకార్థముగా ఉండాలని
దేవుడు ఆజ్ఞాపించాడు.





యెరికో పట్టణపు గోడలు చాలా
బలమైనవి. తన ప్రజల పక్షమున
దేవుడే యుద్ధమును జరిగించి
జయమును అనుగ్రహిస్తాడని
చూపుటకు దేవుడు తన
సేనాధిపతిగా ఒక దూతను
పరలోకమునుండి యెహోషువ
వద్దకు పంపాడు.



ఇప్పుడు యెరికోపై దాడి చేయమని దేవుడు యెహోషువకు ఆజ్ఞాపించాడు. ఈ యుద్ధవ్యూహం చాలా వింతగా ఉంది. దేవుని ప్రజలందరూ ఆ పట్టణముచుట్టు ప్రతిదినం ఆరుసార్లు మరియు ఏడవ దినమున ఏడుసార్లు తిరగాలి. వారు బూరలు ఊది కేకలు వేసినపుడు ఆ పట్టణపు గోడలు కూలిపోతాయి.

యెహోషువ మరియు ప్రజలందరూ దేవుడు చెప్పినట్లే చేశారు. బహుశా  బూరలు ఊదుచూ కేకలు వేస్తున్న ఇశ్రాయేలీయులను చూచి యెరికో ప్రజలు హేళన చేసిఉంటారు. కాని ఏడవ దినమున ఏడుమారులు పట్టణము చుట్టూ తిరిగిన తరువాత యాజకులు పొట్టేలుకొమ్ము బూరను ఊదినపుడు దేవుడు వాగ్దానము చేసినట్లే యెరికో గోడలు కూలిపోయాయి.









రాహాబు ఇంటివారు మాత్రమే
రక్షింపబడ్డారు. ఆమె ఒక తొగరు
దారమును కిటికీకి కట్టింది. దేవుడు
చెప్పినట్లుగానే వారు యెరికోను
నాశనము చేశారు కాని రాహాబును
ఆమె ఇంటివారందరిని రక్షించారు.



వారు ఆ పట్టణములోని బంగారమును, ఇత్తడిని
దేవుని ధనాగారములో ఉంచారు. ఆ యెరికో
పట్టణమును కట్టించబోవు వారిమీదికి వచ్చు
శాపమును యెహోషువ వారితో చెప్పాడు.



కనానులో ఉన్నవారందరూ యెహోషువ
యెరికోను ఓడించిన విషయం విని
భయపడ్డారు. దేవుడు తన ప్రజలకు తోడుగా
ఉన్నాడని కనానీయులకు తెలుసు.

యెహోషువ నాయకత్వ బాధ్యతలను స్వీకరించుట

ఈ కథను మనము బైబిలులో

యెహోషువ **1-6** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.